RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 357 పేజీలు - 08 ఆదివారం 16 నవంబర్ 2025

## 19న పీఎం కిసాన్ నిధుల విడుదల

- 11కోట్ల రైతు కుటుంబాలకు లబ్ధి
- కేంద్ర మంత్రి చౌహాన్ వెల్లడి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 15:** దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం కింద 21వ విడత నిధులను ఈ నెల 19న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఓ ప్రకటనలో తెలిపారు. అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2019 ఫిబ్రవరి 24న పీఎం-కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏటా మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతోంది. ఇప్పటివరకు 20 విడతల్లో దేశవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రైతు కుటుంబాలకు రూ.3.70 లక్షల కోట్లకు పైగా నిధులను పంపిణీ చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఈ పథకం ప్రయోజనాలు పొందాలంటే రైతుల భూమి వివరాలు తప్పనిసరిగా పీఎం-కిసాన్ పోర్టల్‌లో నమోదై ఉండాలి. అలాగే, బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం కూడా తప్పనిసరి. ఈ నిబంధనలు పాటించిన రైతులకే 21వ విడత నిధులు వారి ఖాతాల్లో జమ అవుతాయి.

## సిఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటుకు విన్ గ్రూప్ ఆసక్తి




## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి




- బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు
- అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
- కుల రాజకీయాలను తిరస్కరించింది
- సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

**తొలి అక్షరం/నర్మదా, నవంబర్ 15:** వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సా ముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదా లో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని మిగతా2లో...

## కూరగాయల సాగుకు ప్రోత్సాహం

- కొత్తగా 10 వేల ఎకరాల్లో సాగు
- రైతులపై రూ.9,600 నేరుగా సబ్సిడీ
- రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు!

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్15:** రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది.



వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును మిగతా2లో...

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్
- సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్






## నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

- అనుకోకుండా జరిగిన ప్రమాదమే ...
- జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి
- ప్రమాదంపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హెూంశాఖ

**తొలి అక్షరం/శ్రీనగర్, నవంబర్ 15:** జమ్మూ కశ్మీర్ నౌగామ్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన బ్లాస్ట్‌పై కేంద్ర హెూం మంత్రిత్వశాఖ స్పందించింది. ఈ పేలుడు ఘటనలో తొమ్మిది ప్రాణాలో కోల్పోయారని.. 27 మంది పోలీసులు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారని పేర్కొంది. నౌగామ్ పేలుడుపై మంత్రిత్వ శాఖ మిగతా2లో...

## ఐరాసాలో సంస్కరణలు చేయాలి

- మరింత పారదర్శకంగా పని చేయాలి
- ఐరాసా భారత రాయబారి పర్వతనేని హరీశ్
- ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి
- 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు..?



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 15:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హెూదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి ఛైర్ హెూదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతా మండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో మిగతా2లో...



## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

- 2030 నాటికి రాష్ట్రాన్ని ఆదిశగా తీర్చిదిద్దుతాం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్15:** గచ్చిబౌలి ఐఎస్బీ లో సమ్మిట్‌ను కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌బీ, ముంజాల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ కలిసి నిర్వహించిన 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ.. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మిగతా2లో...

## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం






## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

- హరీష్ రావు పార్టీకి మోసం చేస్తున్నాడు
- మరో బాంబు పేల్చిన కల్వకుంట్ల కవిత

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్15:** ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలొాదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్వీట్ పెట్టిన విషయం తెలిసిందే. మిగతా2లో...

## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

- బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి
- మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్15:** విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయి జాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకు ంటామని ప్రకటించారు. మిగతా2లో...

# బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియా పాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

# ఐరాసాలో సంస్కరణలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండ్టే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు."ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఆఫ్రికా ఖండానికి ఆ అవకాశమిస్తే భారత్ తప్పకుండా సహకరిస్తుంది. చాలా ప్రపంచ దేశాలు కూడా ఇదే కోరుకుంటున్నాయి. యావత్ ప్రపంచాన్ని కలుపుకుపోయే, సమర్థమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు."భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి. నివేదికను ఆ కోణంలోనే విశ్లేషణాత్మకంగా తయారు చేయించాలి" అని పర్వతనేని హరీశ్ కోరారు.

# విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ది చెబుతారని హెచ్చరించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ది చెబుతారని హెచ్చరించారు.

## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా
# దిశగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

వేగవంతమైన మార్పులను తెలంగాణ తనకు అనుకూలంగా మార్చుకునే దిశగా పనిచేస్తుందన్నారు. ప్రపంచంలో గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని, ఇది తెలంగాణకు పెద్ద అవకాశమని అన్నారు. గతేడాది దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5 లక్షల కోట్లను దాటడం, రక్షణ ఎగుమతులు 12 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ శక్తిని సూచిస్తోందని వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం కీలక భాగం కానుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కి పైగా అంతర్జాతీయ, జాతీయ ఏరోస్పేస్ డిఫెన్స్ కంపెనీలు, 1,500కి పైగా ఎంఎస్‌ఎంఈలు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి తీసుకెళ్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023-24లో రూ.15,900 కోట్లుగా ఉండగా, 2024-25లో తొలి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల విజయాన్ని చూపిస్తోందని మంత్రి చెప్పారు. ఆదిభట్లలో టాటా, సాఫ్రాన్ రూ.425 కోట్ల విలువైన యంత్రాంగం ఇటీవల ప్రారంభమైందని, త్వరలోనే జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ రూ.800 కోట్లతో యూఏవీ తయారీ కేంద్రం, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ రూ.500 కోట్లతో డిఫెన్స్ ఫెసిలిటీ కూడా ప్రారంభంకాను న్నాయని వెల్లడించారు. ఇంకా పలువురు దిగ్గజ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయని మంత్రి తెలిపారు.

# బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో తాజాగా.. మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు. జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్ నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకొవాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకీపారేశారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు.. హరీష్ రావు..రైతుల్ని కూడా బలిపశువును చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ను మార్చారని ఎద్దేవా చేశారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టిందని కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు తప్పిదాల వల్ల.. కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు బీడు బారిపోతున్నాయన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో మెదక్ జిల్లారైతులకు చుక్క నీరుకూడా లభించలేదన్నారు. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డికు సంబంధాలు ఉన్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో ప్రశ్నించే శక్తిగా జాగృతి పనిచేస్తునే ఉంటుందని కల్వకుంట్ల కవిత తెల్చి చెప్పారు.

# తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 15:** తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్‌సైట్ హ్యాకింగ్‌పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

# నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

(మొదటి పేజీ తరువాయి)

జాయింట్ సెక్రటరీ (జమ్మూ కశ్మీర్ డివిజన్) ప్రశాంత్ లోఖండే మాట్లాడుతూ.. పేలుడు కారణంగా పోలీస్ స్టేషన్ భవనం, చుట్టుపక్కల ఉన్న కొన్ని నిర్మాణాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నామన్నారు.ఈ విషయంలో ఎలాంటి ఊహాగానాలను నమ్మకూడదన్నారు. శుక్రవారం రాత్రి 11:20 గంటల ప్రాంతంలో నౌగామ్ పోలీస్ స్టేషన్ లోపల దురదృష్టకర ప్రమాదవశాత్తూ పేలుడు సంభవించిందని ఆయన అన్నారు. టెర్రర్ మాడ్యూల్ దర్యాప్తు సమయంలో పేలుడు పదార్థాలు, రసాయనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌లోని బహిరంగ ప్రదేశంలో సురక్షితంగా నిల్వ చేశారన్నారు. ప్రామాణిక దర్యాప్తు విధానంలో భాగంగా నమూనాలను సేకరిస్తున్న సమయంలో పేలుడు జరిగిందన్నారు. ఫోరెన్సిక్ టెస్ట్ కోసం నమూనాలను సేకరిస్తుండగా ఈ దుర్ఘటన జరిగిందన్నారు.హర్యానా ఫరీదాబాద్ నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు అస్థిరంగా, సున్నితంగా ఉన్నాయని.. ఈ విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ లోఖండే పేర్కొన్నారు. నమూనాలు సేకరిస్తున్న సమయంలో అకస్మాత్తుగా పేలుడు సంభవించినట్లుగా చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడుపై దర్యాప్తు కొనసాగుతోందని.. పేలుడులో గాయపడ్డ వారికి వెంటనే వైద్య చికిత్స కోసం తరలించినట్లు చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడుకు గల కారణాలపై దర్యాప్తు జరుగుతుందన్నారు. ఈ సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం సంఘీభావం తెలుపుతుందన్నారు.

# రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 15:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌కు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

# పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 15:** తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు రూ. 2.51 లక్షలు మేర లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, 289 రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లోనే ఉండిపోయినట్లు గుర్తించారు. అధికారుల అనుమతి లేకుండానే 19 మంది ప్రైవేటు వ్యక్తులు, అలాగే 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించారు. పలు కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని కూడా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా 13 మంది సబ్ రిజిస్ట్రార్ అధికారుల నివాసాల్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వారి ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# సిఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 15:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో సమావేశమయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండగా, దేశ రాజధానిలో ముఖ్యమంత్రితో సీఈవో భేటీ అయ్యారు. తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి విన్ గ్రూప్ ఆసక్తి కనబరిచింది. ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు విన్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఇదిలా ఉండగా, అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిశారు.

# కూరగాయల సాగుకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ.24,000 వరకూ ఉంటాయి. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ.9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు-విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. సిద్దిపేట ములుగు, హైదరాబాద్ జీడిమెట్లలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నర్సరీలు ఈ ప్రాజెక్ట్ కోసం నాట్లు సిద్ధం చేస్తున్నాయి. రైతులకు అవసరమైన విత్తనాలను కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుంది. రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తి పెంచి మార్కెట్లలో ధరలను స్థిరంగా ఉంచేందుకు ఈ ప్రోత్సాహక పథకం కీలకమవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది.

# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 15:** విద్యార్థినీ,విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో లయన్ సబిత,లయన్ విమల ఆధ్వర్యంలో క్విజ్ మరియు వ్యాసరచన పోటీలు,ఊకల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు లయన్ అరుణ ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు, వడ్డే కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో లయన్ శేషువల్లి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచి ప్రథమ,ద్వితీయ బహుమతులను డిస్టిక్ జీఎల్టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరు శారద,డిస్టిక్ క్యాబినెట్ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్.నాగవాణి చేతుల మీదుగా అందజేశారు.పండిత్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి చిన్నారుల ఆట,పాటల మధ్య బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి శైలజ, పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణలతో హరిహర గోశాలతో మారు మ్రోగిన ఆలయ ప్రాంగణం




**తొలి అక్షరం/గణపురం 16:** మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న గణపతి, శివలింగ, నవగ్రహా, అష్టబలిపీఠ ప్రతిష్ఠాపనతో పాటు కుంభాభిషేక మహోత్సవాలు రెండవ రోజు శనివారం ఘనంగా కొనసాగాయి. ఆలయ ప్రాంగణం శివనామస్మరణలతో, హరినామ గోషాలతో మారుమ్రోగింది. శనివారం తెల్లవారుజామునే వేదపండితులు మంగళవాద్య నాదాలతో నిత్య హెూమాదులను ప్రారంభించి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం దేవతామూర్తులకు అష్టోత్తర శతకలశ కుంభాభిషేకం నిర్వహించగా, విగ్రహమూర్తులకు దాన్యసేనాది వాసం వేడుక ఎంతో వైభవంగా జరిగింది. సహస్రలింగార్చన ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణల మధ్య అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ ఆత్మీయ అనుభూతి కలిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహోత్సవాలు ఆధ్యాత్మికతకు వేదికగా మారాయి. ఆదివారం ఉదయం 6 గంటలకు గణపతి, నవగ్రహా, శివలింగ, అష్టబలిపీఠ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు. మహోత్సవ సందర్భంగా ఆడపడుచులందరూ తమ ఇళ్ల వద్ద నుండి మంగళహారతులతో నడకబాటలోని దేవాలయానికి విచ్చేసి స్వామి దరహాసనానికి హారతులు అందించాలని కోరారు. ఆలయ ప్రాంగణంలో పూజా కార్యక్రమాల అనంతరం అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తుల రాకపోకలకు, సకల ఏర్పాట్లకు వాలంటీర్లు కృషి చేస్తున్నారు. ఆలయం చుట్టుపక్కల విద్యుత్ దీపాల అలంకరణతో కనువిందు చేస్తున్నాయి.

# జయశంకర్ జిల్లా బీసీ ఉద్యమానికి కొత్త ఊపు

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా బత్తిని శివశంకర్ నియామకం**



**తొలి అక్షరం/జయశంకర్ జిల్లా (నవంబర్16):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య గారి ఆదేశాల మేరకు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్లు బత్తిని శివశంకర్ గౌడ్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా అధికారికంగా నియమించారు.జిల్లాలో బీసీ హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న బత్తిని శివశంకర్ గౌడ్ కు ఈ బాధ్యత రావడం బీసీ నాయకులు, కార్యకర్తల్లో ఆనందాన్ని రేకెత్తించింది.గతంలో ఆయన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఘన్పూర్ మండల అధ్యక్షుడిగా, తరువాత ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా విశేష సేవలు అందించారు.అలాగే కల్లుగీత కార్మిక సంఘం జయశంకర్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి కార్మిక సమస్యల పరిష్కారంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.జిల్లాలో బీసీ ఉద్యమ బలోపేతానికి, బీసీ సమాజ సమస్యల పరిష్కారానికి బత్తిని శివశంకర్ గౌడ్ అహర్నిశలు శ్రమిస్తున్నందుకు గుర్తింపుగా ఈ కీలక పదవి అప్పగించామని నాయకులు తెలిపారు.

# పొగాకు రహిత సమాజం, మాధకద్రవ్యలకు దూరంగా యూవత




**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 15:** అయిడిన్ లోపం వలన వచ్చే వ్యాధుల పై అవగాహనా కార్యక్రమం.....హెచ్ ఇ ఓ జి గోపాల్ జడ్పీహెచ్ఎస్ ఇంద్రపాలనగరం విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులుసిగరెట్లు, బీడీలు, గుట్కా, జర్దా, పాన్ మసాలా, తంబాకు వంటివి వాడకూడదని, చెడు వ్యసనాలు బారిన పడకూడదని, పొగాకు వాడకం వల్ల కలిగే క్యాన్సర్ ముఖ్యంగా నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గొంతు క్యాన్సర్,శ్వాస సంబంధిత వ్యాధులు, గుండె సంబంధ మైన సంభవిస్తాయని చెప్పడం జరిగింది, యువత చెడు అలవాట్లకు అలవాటు కావొద్దని, మాదాక ద్రవ్యలకు అలవాటు కావద్దని తెలియచేసినారు. అయిడిన్ లోపం వలన థైరా యిడు, గొయిటర్, బుద్ధిమాంద్యం, ఎదుగుదల లోపిస్తాసి అని అందరూ అయోడిజడ్ సాల్ట్, ఉదయించే సూర్యుని గుర్తు ఉన్న ఉప్పును వాడవాలెనని తెలియజేసినారు. వ్యాసరచన నిర్వహించి విజేత లకు ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేసి , పొగాకు రహిత విద్యా సంస్థ సర్టిఫికెట్ హెడ్ మాస్టరు కి అందజేసి, ప్రతిజ్ఞ, ర్యాలీ, నిర్వహించ నిన్నది ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టర్ శేఖర్ ఏఎన్ఎం అరుంధతి, సునీత, బాలమణి ఆశ ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధ్యం

- ఎంపీడీవో కూస వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 15:** ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు సులభతరమవుతాయని ఎంపీడీవో కూస వెంకటేశ్వర్లు అన్నారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( ఎస్ జీ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో శనివారం మండలంలోని గుర్తూరు ఆదర్శ పాఠశాలలో అండర్ -19 రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడలు ప్రారంభమయ్యాయి.ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, ఎస్ జీ ఎఫ్ ఐ రాష్ట్ర పరిశీలకులు సమ్మయ్య లతో కలిసి ఎంపీడీవో రాష్ట్రస్థాయి క్రీడలను ప్రారంభించారు.రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి జట్లు పాల్గొన్నాయి.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ.... విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలికి తీయడం కోసం ఆటల పోటీలు నిర్వహించి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. విద్యార్థులు తమకు నచ్చినక్రీడలో ఆసక్తి పెంచుకుని ప్రావీణ్యం పొందితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం ఇస్తుందన్నారు. విద్యా, క్రీడా ప్రమాణాలు పెంపొందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో ప్రోత్సహిస్తే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని ఆ దిశగా పీఈటీలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఎస్ జి ఎఫ్ఐ రాష్ట్ర కోఆర్డినేటర్ పివి రమణ, సహాయకులు సిహెచ్ ఐలయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు కొప్పుల శంకర్ ప్రభాకర్ సురేష్ వరప్రసాద్, నెట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ సురేష్, జోన్ సెక్రెటరీ మల్లయ్య, ఎండి. ఇమామ్, చంద్రభాను తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ బిర్సముండ ఆచరణలు అందరికీ ఆదర్శం



**తొలి అక్షరం/మహబూబాబాద్, బ్యూరో నవంబర్ 15:** భగవాన్ బిర్సా ముండా ఆశయాలు అందరికీ ఆదర్శమని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ దేశరాం అన్నారు.జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోనీ బాలికల ఆశ్రమ పాఠశాలలో భగవాన్ బిర్సా ముండ జయంతి వేడుకలను వివిధ సంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డైరెక్టర్ దేశిరాం నాయక్ ముఖ్య అతిధులుగా విచ్చేసి, గిరిజన సంఘాల నాయకులతో కలిసి భగవాన్ బీర్సా ముండా చిత్రాభిపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనీ వివిధ సంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. అలాగే వారోత్సవాల్లో భాగంగా ఆయా పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు డాక్టర్ చింతా రమేష్, వట్టం ఉపేందర్, అయిలబోయిన వీరయ్య, బోడ లక్ష్మణ్ నాయక్ లు ముఖ్యులుగా ఏ టి డి ఓ కొత్తగూడ భాస్కర్, మహబూబాబాద్ ఏ టి డి ఓ ఉపేందర్, ACMO PMRC డి. రాములు , డిప్యూటీ డిఇఓ సారయ్య , జి సి డి ఓ విజయ, ఎస్ ఓ కొమ్మలు , డి ఆర్ పి శ్రీకాంత్, గిరిజన ఉపాధ్యాయ సంఘాల నాయకులు వాసం నాగేశ్వరరావు, పెనక ప్రభాకర్, వివిధ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాసరావు, వాసం సారంగాపాణి , పుల్సం శ్రీనివాస్, ఆదిలక్ష్మి, సక్రు, కోటేశ్వరీ , బాబు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి వైద్య సేవలు అందించి పేరు ప్రఖ్యాతులు పొందాలి: నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం







**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 15:** మండల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని నకిరేకల్ వేముల వీరేశం తెలిపారు. శనివారం నాడు అక్కెనపల్లి నాగేష్ ఏర్పాటు చేసిన రితిక క్లినిక్,మెడికల్ హాల్%డ% డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభించి మాట్లాడారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ కె అరుణాదేవి, ఎండి, డీజీవో డాక్టర్.కే వేణుగోపాల్ హాజరయ్యారు.సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని సూచించారు. **20 సంవత్సరాల అనుభవం కలిగిన డాక్టర్ కె. అరుణా దేవి తో మెరుగైన వైద్య సేవలు** నిర్వాహకులు అక్కెనపల్లి నాగేష్ వైద్య సేవలో 20 సంవత్సరాలు అనుభవం కలిగిన డా.అరుణాదేవితో వైద్య సేవలు నిర్వహిస్తున్నామని మండల ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని క్లినిక్ నిర్వహకులు అక్కనపెల్లి నాగేష్ తెలిపారు. గర్భిణి మరియు స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు డా..కే.అరుణాదేవి ప్రతిరోజూ ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు వైద్య సేవలు అందిస్తుందని మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ అన్ని రకాల రక్త మూత్ర,షుగర్, లిఫిడ్ ప్రొఫైల్,లివర్ ఫంక్షన్, థైరాయిడ్,ఎలక్ట్రోలైట్స్,డెంగ్యూ తదితర రక్త పరీక్షలు మూత్ర పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.వీరి వెంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, గోదాసు పృథ్వి రాజ్,జెల్ల వెంకటేష్,రామిని రమేష్, వనం చంద్రశేఖర్,బండ దామోదర్ రెడ్డి,బొడ్డు సురేందర్ రావు,కోట సుధాకర్,ఎండి అక్రమ్, నక్క యాదయ్య,చలమల్ల లింగారెడ్డి,పల్లపు రాములు, బొంత మల్లేష్ తదితరులు ఉన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని నిరుపేద గౌడ కుటుంబానికి చెందిన బత్తిని మల్లేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా,గౌడ సొసైటీ సభ్యుల ఆర్థిక సహకారంతో శనివారం ఆత్మకూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సహాయంనీ అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ మల్లేష్ కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని, త్వరలోనే మల్లేష్ భార్యకు జీవన ఉపాధి కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్,గౌడసంఘం రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, కల్లుగీతకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్,గౌడ సంఘం కార్యదర్శి బొడిగె వెంకన్న గౌడ్,గౌడ సంఘం కోశాధికారి రంగస్వామి గౌడ్,గౌడ సంఘం డైరెక్టర్లు బత్తిని నరసయ్య గౌడ్, బూడిది రాజు గౌడ్,గౌడ సంఘం సభ్యులు బూడిది స్వామి గౌడ్, చెరుకు మల్లేష్ గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, బూడిది శేఖర్ గౌడ్,బూడిది రామకృష్ణ గౌడ్, పాల్గొన్నారు.

# సిద్దేశ్వర్ కాటన్ మిల్ దళారులకు కొమ్ము కాస్తున్న యజమాన్యం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని సిద్దేశ్వర కాటన్ మిల్ లో రైతులు ప్రత్తి అమ్ముకోవడానికి స్లాట్ బుక్ చేసుకొని మిల్లుకు తీసుకొని రాగా రైతులకు తేమ శాతం ఎక్కువ ఉందని రంగు మారిందని కాయలు కాయలు ఉందని రిజెక్ట్ చేస్తున్నారు.సీసీఐ అధికారులను పక్కన కూర్చోబెట్టి మిల్లు యాజమానులే మ్యాచర్ చూస్తూ పత్తిని సెలెక్ట్ చేస్తున్నారు.రిజెక్ట్ అయిన పత్తిని మిల్లు యాజమాన్యం ప్రైవేట్ లో 5500 నుండి 6000 వరకు కొనుగోలు చేస్తున్నారు.ఆ కొనుగోలు చేసిన పత్తిని వాళ్లకు సంబంధించిన రైతుల పేరు మీద హుజూర్నగర్ ఆలియా ఆలేరు ప్రాంతాల రైతుల పేర్ల మీద స్లాట్ బుక్ చేసుకొని సీసీఐలో అమ్ముకుంటున్నారు. దయచేసి రైతులని కాపాడాలని దళారుల వ్యవస్థను అరికట్టాలని అధికారులను ఆత్మకూరు(ఎం) మండల భారతీయ జనతా పార్టీ శాఖ తరపున వేడుకుంటున్నామని అన్నారు.

# బ్యాంక్ సేవల్లో లంచ్ బ్రేక్ పేరుతో కౌంటర్లను మూసివేయడానికి వీలులేదు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 15:** భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) నిబంధనల ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ లేదా సహకార బ్యాంకుల్లో భోజనం కోసం ఎలాంటి నిర్ణీత సమయం లేదు. భోజన సమయంలో కౌంటర్లన్నీ ఒకేసారి మూసివేయకూడదు. విధుల్లో ఉన్న సిబ్బందిలో ఎవరో ఒకరు రొటేషన్ పద్ధతిలో కస్టమర్లకు తప్పనిసరిగా సేవలు అందించాల్సి ఉంటుంది. ఒకప్పుడు బ్యాంకుల్లో ఈ లంచ్ బ్రేక్ ఉండేది కానీ ప్రస్తుతం ఇది చెల్లదు.ఒకవేళ ఏ బ్యాంకులోనైనా లంచ్ బ్రేక్ పేరు చెప్పి ఇబ్బంది పెడితే వినియోగదారులు ఆర్బీఐ కస్టమర్ కేర్కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

# నాగార్జున స్కూల్లో ప్లే స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 15:** రామన్నపేట మండల కేంద్రంలోని నాగార్జున పాఠశాల ప్లే స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం . విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు జమీల్, జెల్ల వెంకటేష్, రామిని రమేష్, అక్రమ్, రామన్నపేట మాజీ సర్పంచ్ శిరీష శిరీషపృధ్వీరాజ్ నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్. నాగరాజు పాఠశాల సిబ్బంది మరియు తదితరుల పాల్గొన్నారు.

# నంద్యాల బిక్షం రెడ్డిని పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 15:** చెయ్యి విరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రామన్నపేట మండలం సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి ని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్న.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డిమాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి జిల్లా నాయకులు రామిని రమేష్ తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన అంజయ్య స్వామి

### - యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అభిషేక లడ్డు ప్రసాదం అందజేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన ఉప్పల ప్రభాకర్ నాగలక్ష్మి ల ఏకైక పుత్రిక నాగజ్యోతి జై చందర్ ల వివాహం శనివారం హైదరాబాద్ లోని కొంపెల్లిలో జరుగగా కైలాసపురం ఆలయ వ్యవస్థాపక అర్చక స్వాములు, భక్తి రత్న అవార్డు గ్రహీత, ఐ వి ఎఫ్ రాష్ట్ర ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి దంపతులు ఆశీర్వదించి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అభిషేక లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వరుని తల్లిదండ్రులు దాచేపల్లి మమతారాణి నాగేశ్వరరావు, పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## చింపాజీ వేషాధారణ వస్త్రాలను అందజేసిన డా. ర్యాకల శ్రీనివాస్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 15:** పట్టణాల్లో పల్లెల్లో రైతుల పంటలు ప్రజలపై దాడులు చేస్తూ అలజడి సృష్టిస్తున్న కోతులను నివారణ కోసం భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో సామాజికవేత్త డా. ర్యాకల శ్రీనివాస్ వినూత్న పద్ధతిలో కోతులను నివారించడానికి ఒక ప్రత్యేక వ్యక్తిని నియమించి అతనికి గ్రామం తరపున చింపాంజీ దుస్తులు ధరించి తిరుగుతూ కోతులను పారదోలారు.చింపాంజీ వేషాలను చూసి కోతులు భయపడి గ్రామం నుండి వెళ్లిపోవడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు డా. ర్యాకల శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మండలం ఎంపీడీవో శ్రీనివాస్ మరియు గ్రామ యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 15:** వెంకటేశ్వర కాలనీలో కురెల్లి సోమయ్య స్వగృహంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## గౌడఅన్నల ఆరాధ్య దైవం కాటమయ్య గూడి నిర్మాణ పూజ కార్యక్రమంలో నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము



**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గౌడఅన్నల ఆరాధ్యదైవం కాటమయ్య గుడి నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న. నెక్కొండ పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి నెక్కొండ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, రిటైర్డ్ ఏ ఈ చల్లా రఘోత్తం రెడ్డి, వరంగల్ జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు కారింగుల సురేష్, మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, కక్కేర్ల నాగయ్య, కొయ్యడి శ్రీనివాస్, కొంకాల కుమార్, పలుసం నవీన్, పలుసం రాములు, బూరగాని కొమురయ్య, బురుగు నర్సయ్య, తాళ్లపెల్లి చెన్నకేశవులు, గడ్డం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం వైద్యానికి, విద్యకు పెద్దపేట

**● మెడికల్ కాలేజ్ బాయ్స్ హాస్టల్ ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీ నాయక్..**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 15:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు, వైద్యానికి ప్రాముఖ్యతను ఇచ్చి పెద్ద పీట వేసినట్లు శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్లో నిర్మించిన బాయ్స్ హాస్టల్ను ను శాస సభ్యులు వైద్యులు భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు. కొత్త భవనం ప్రారంభంతో వసతి సమస్యలు తగ్గుతాయని మెడికోలు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూగత ప్రభుత్వ కాలంలో చేపట్టిన , పనులు పూర్తికాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.వసతి సదుపాయం లేక పలువురు మెడికోలు బయట ప్రైవేట్ గదులు తీసుకుని అధిక అద్దెలు చెల్లించాల్సి వచ్చిన పరిస్థితిని నుండి ప్రభుత్వం సొంత హాస్టల్ నిర్మించి సమస్యలు తీర్చిదని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం అని,రేవంత్ ప్రభుత్వం లో విద్య,వైద్యం కు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వారి కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,పిఎసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ,ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం,మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకన్న,శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ గుండెగాని ఐలయ్య,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్,ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ నాయకులు సారగండ్ల నరేష్,ఎలగందుల సైదులు,చేపూరి సోమేశ్వర్ సాయి,ఉగ్గె ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా 93 కేసులు పరిష్కారం

**● లోక్ అధాలత్ను వినియోగించుకున్న కక్షిదారులు**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న కోర్టు పరిధిలో మొత్తం 93 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం నాడు రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి,అదనపు ఇంఛార్జి ఎస్.శిరీష కోర్టు హాల్లో ప్రత్యేక లోక్ అధాలత్ ను నిర్వహించారు.రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట,వలిగొండ, మోత్కూరు,అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు,ప్రీ లిటికేషన్,భూ వివాద కేసులు 77, ఇతర పిట్టి కేసులు 16 పరిష్కరించుకున్నారు.అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే రాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు.కోర్టు ప్రాంగణంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్,కానుగంటి శ్రీశైలంలు కలిసి పోలీస్ సిబ్బంది సమక్షంలో వివిధ రకాల కేసులు నిమిత్తం కోర్టుకి వచ్చిన వారికి లీగల్ సర్వీసెస్ ద్వారా కేసులు పరిష్కరించుకునే మార్గాలు, సూచనలు అందజేశారు.అనంతం వారికి లోక్ అదాలత్,లీగల్ సర్వీసెస్ కి సంబందించిన బ్రోచర్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు,వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బంది,కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కంట మహేశ్వర స్వామి గుడి నిర్మాణ భూమి పూజ కు ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, ఈ కార్యక్రమంలో సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్,రావు,డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్,ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను చల్ల పాపిరెడ్డి మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ ఆఫ్జల్ గౌడ సంఘ నాయకులు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు

**● జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 15:** గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలుగా ఉండాలని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ అన్నారు. 58వ జాతీయ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి (డిపిఆర్ఓ) పసునూరి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని, పుస్తక ప్రదర్శనను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుస్తకాలు జ్ఞానాన్ని అందిస్తాయని, అటువంటి విజ్ఞానమే ప్రామాణికంగా మానవతా హృదయాన్ని అందించే గ్రంథాలయాలు సమాజానికి గుండెకాయ లాంటివని పేర్కొన్నారు.ప్రపంచాన్ని మార్చే శక్తి పుస్తకానికి మాత్రమే ఉందని, మంచి వ్యక్తిత్వం పుస్తకాల ద్వారా మాత్రమే ఏర్పడుతుందని, అందుచేత బాల్యం నుంచే చదువుతో పాటు పుస్తక పఠనం పట్ల పిల్లల్లో ఆసక్తి పెంచితేనే విజ్ఞానవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు.గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చని, పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయన్నారు.ఈ పుస్తక ప్రదర్శనలో బాల సాహిత్యం, ఆధ్యాత్మిక సాహిత్యం, అభ్యుదయ సాహిత్యం, ప్రగతిశీల సాహిత్యం, రెఫరెన్స్, నవలలు, దేశ నాయకుల చరిత్రలు, నిఘంటువులు, పోటీ పరీక్షలకు సంబంధించిన అకాడమీ పుస్తకాలను ప్రదర్శించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకులు జి. విజేందర్, సి హెచ్. రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి, బి. యాదమ్మ, గ్రంథాలయ పాఠకులు ముఖేష్, శ్రీకాంత్ శారద, దేవ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ, పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 15:** సూర్యాపేట పట్టణంలోని సదాశివ రెడ్డి ఫంక్షన్ హాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు యార్కల కౌశిక్ రెడ్డి – ప్రవళికల వివాహ వేడుకకు కుటుంబ సభ్యులతో కలసి హాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ సహచర మాజీ ఎమ్మెల్యేలు,తదితరులు పాల్గొన్నారు.మరియు భువనగిరి పట్టణంలో ఎస్వీఎం ఫంక్షన్ హాల్లో నమస్తే తెలంగాణ యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫర్ శ్రీకాంత్ కుమారుడు మాన్విక్ రామ్ మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా బెల్టు షాపులకు మద్యం సరఫరా

**● సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటాలు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పరిధిలో లెక్కకు మించి బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా మద్యం సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం.. ఆడుతూ సమయపాలన పాటించకుండా మద్యం వ్యాపారులు,బెల్టు షాపు యజమానులు.. ప్రతి ఊర్లో ఐదు ఆరుకు మించి బెల్టు షాపులు నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులు నోముల రవిందర్ రెడ్డి అన్నారు. మద్యం దుకాణాల ఏర్పాటు నిర్వహణ విషయంలో ఆలేరు నియోజకవర్గాన్ని మరో మునుగోడుని చేయాలని ప్రభుత్వ విప్,ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకి విజ్ఞప్తి చేస్తున్నారు.మునుగోడు నియోజకవర్గంలో శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మహిళ సోదరీమణుల కోసం సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని వారికి ధన్యవాదాలు తెలిపారు.మద్యం దుకాణాలు సాయంత్రం వేళలో మాత్రమే తీయాలని మద్యం దుకాణదారులకు ఖరాఖండిగా చెప్పిన ఏకైక నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని అన్నారు.ఉదయం నుంచి తాగే అలవాటు వున్న వారు ఎమ్మెల్యే తీసుకొనే నిర్ణయం వలన ఎన్నో పచ్చని కాపురాలు అప్పుల పాలు కాకుండా కొన్ని కుటుంబాలను మద్యం దుకాణాల కట్టడి వల్ల..కొంతైనా మార్పు జరిగితే ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి మహిళా లోకం మీకు రుణపడి ఉంటారని,అలాగే మద్యం దుకాణాలు ఊరి బయట పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేని కోరుతున్నారు.

## షాద్ నగర్ నారాయణ పాఠశాలలో ఎన్‌పిఎల్ బాలల దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 15:** పట్టణంలోని నారాయణ పాఠశాలలో శుక్రవారం రోజు నారాయణ ప్రీమియర్ లీగ్ (ఈ కిడ్స్) విభాగాలకు పోటీలను ఎంతో ఘనంగా నిర్వహించారు. అలాగే బాలల దినోత్సవ వేడుకలు కూడా ఘనంగా జరిగాయి. ఏ జీఎం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో కేవలం చదువు మాత్రమే కాకుండా విద్యార్థులు మానసికంగా, శారీరకంగా కూడా ధృఢంగా ఉండాలి అనే సంకల్పంతో ఈ క్రీడలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ముందుండే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఇంకెన్నో నిర్వహిస్తామని పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు. రన్నింగ్ రేస్ , మ్యూజికల్ చైర్, జంబో విత్ కోన్ మొదలైన ఆటలను నిర్వహించారు. విద్యార్థులకు ఎంతో ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొని తమ ఆటపాటలతో అందరిని అలరింప చేశారు. విజేతలను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి, ఇ కిడ్స్ కో ఆర్డినేటర్ మాధురి, వైస్ ప్రిన్సిపల్ అనసూయ, ఉపాధ్యాయబృంద, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దీపోత్సవానికి లక్ష విరాళంతో ఉదారత చాటిన తొర్రూర్ ప్రముఖ రియల్టర్ బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 15:** కార్తీక మాస పుణ్యకాలంలో భక్తి–ప్రేమల సంద్రంగా జరిగే దీపోత్సవానికి శనివారం తొర్రూరు ప్రముఖ రియల్టర్ బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్ లక్ష రూపాయల భారీ విరాళం అందించి ఉదారత చాటుకున్నారు.తొర్రూరు మున్సిపల్ కేంద్రంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17న (సోమవారం) నిర్వహించే కార్తీక దీపోత్సవం కార్యక్రమానికి దీపాల అలంకరణ, భక్తుల సౌకర్యాల కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.రాజేందర్ సేవాభావం తెలుసుకుని గ్రామస్థులు ప్రశంసలు కురిపిస్తున్నారు.సంప్రదాయాల పరిరక్షణకు, ఆధ్యాత్మిక వేడుకలకు ప్రజలు ఇలా ముందుకు రావడం శ్లాఘనీయమని అన్నారు.“భక్తుల హృదయాల్లో వెలుగు రగిలేలా%ొ% రాజేందర్ విరాళం విరాజిల్లుతోందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థిని,విద్యార్థుల క్షేత్ర పర్యటనలో సెయింట్ థెరిస్సా హైస్కూల్

• పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ చల్లా మమత- యాకూబ్ రెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 15:**
వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని సెయింట్ తరిస్సా హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా కాకతీయుల రాజధాని ఓరుగల్లు సామ్రాజ్యాన్ని పరిపాలించిన కాకతీయ రుద్ర దేవా, ప్రతాపరుద్ర, రుద్రమదేవి, సామ్రాజ్యాలను రాజధాని పట్టణాన్ని విద్యార్థిని విద్యార్థులతో క్షేత్ర క్షేత్ర పర్యటనలో పాల్గొన్న సెయింట్ థెరిస్సా కరస్పాండెంట్ చల్లా మమత రెడ్డి అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు కేవలం పాఠశాలలోనే కాకుండా క్షేత్ర పర్యటనల్లో విద్యార్థి యొక్క మూర్తిమత్వ లక్షణాలను వెలిగితే ఉద్దేశంతో కాకతీయుల కళా వైభవం కనులకు కట్టే విధంగా క్షేత్ర పర్యటనలో భాగంగా సాంఘిక శాస్త్రంలోని ఓరుగల్లు కళాక్షేత్రం కాకతీయ సామ్రాజ్యాన్ని గురించి గైడ్ టీచర్ మాలోత్ దేవేందర్ నాయక్ వ్యవహరిం చడం జరిగింది. రుద్రమదేవి పరిపాలన రాజధాని ఓరుగల్లు ను పరిపాలించిన కాకతీయ రాజుల గురించి పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు వివరించడం జరిగింది, ఈ క్షేత్ర పర్యటనలో పాల్గొన్న ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు ప్రశాంతి టీచర్, అమ్ములు టీచర్, పాఠశాల కరస్పాండెంట్ చల్లా మమత రెడ్డి, హుస్సేన్ సార్ , మాలోత్ దేవేందర్ నాయక్, రమ్య టీచర్లు సందర్శించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు చాలా సంతోషంతో క్షేత్ర పర్యటను కులంకశంగా తెలుసుకొని ఉపయోగించుకోవడం జరిగింది.

# షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్‌లో ముగిసిన స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమం

**స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో పలు కేసులు రాజీ**

**కేసుల పరిష్కారంలో పోలీసులు, న్యాయవాదులు**

**సహకరించిన ప్రతి ఒక్కరిని అభినందించిన అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరియు మండలం న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర, నవంబర్15:** వివిధ కేసుల పరిష్కారం దిశగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమం అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి ఆదేశాలతో ప్రారంభమై ఈరోజు సాయంత్రం ముగిసింది. స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పట్టణ న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాజీమార్గమే రాజమార్గంగా సాగిన స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షిదారులు పాల్గొని వివిధ క్రిమినల్ కేసులలో రాజీ కుదుర్చుకున్నారు. ప్రత్యేకంగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో నేరం ఒప్పుకున్న కేసులకు గాను 92 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా, 71 క్రిమినల్ కేసులలో కక్షిదారులు రాజీ కుదుర్చుకుని కేసులను పరిష్కరించుకోగా మొత్తం 163 క్రిమినల్ కేసులు పరిష్కరించబడ్డాయి.. స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా కేసుల పరిష్కారానికి చొరవ చూపిన న్యాయవాదులను మరియు పోలీసులను, కోర్టు సిబ్బందిని అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి అభినందించారు.

# బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నూతన కారు కొనుగోలు సందర్భంగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న చేతుల మీదుగా ప్రారంభం



**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య నూతన కారు కొనుగోలు చేసిన సందర్భంగా నల్లబెల్లి లోని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వారి నివాసం లో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అక్క వారి చేతుల మీదుగా నూతన వాహనం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా సంగని సూరయ్య కి శుభాకాంక్షలు తెలిపిన, పెద్ది స్వప్న అక్క ఈ కార్యక్రమం లో చంద్రగొండ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సంగని రాజు,నాయకులు వడ్డే విజేందర్,సంగని సతీష్, సంగని సురేష్,దొంగరి సురేష్,దొంగరి రాజు, సుంచు సుమన్,బక్కి శివ,పత్తిపాక బిక్షపతి, సిలువేరు కొమ్మలు,మంకాల చేరాలు చిన్న కొర్పోల్ తొగరు శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# కిరణ్‌పై తప్పుడు ఆరోపణలు ఆపండి - సొసైటీ అధ్యక్షుడు అయిత రమేష్ స్పష్టం

• వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగానే నియమితుడైన కిరణ్

సొసైటీ అధ్యక్షుడు నేను మాత్రమే అయిత రమేష్



**తొలిఅక్షరం/ఘనపురం (నవంబర్16):** ఘనపురం మండలం చెల్పూర్ శ్రీ వినాయక శ్రీనివాస వెల్ఫేర్ సొసైటీ, చెల్పూర్ బస్టాండ్ తరఫున సొసైటీ అధ్యక్షుడు అయిత రమేష్ పుట్టపాక కిరణ్‌పై ప్రచారం జరుగుతున్న ఆరోపణలను ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ%“ఈ సొసైటీ చెల్పూర్ బస్టాండ్ కాలనీలో గత 20 సంవత్సరాలుగా స్థానికుల సంక్షేమం కోసం పనిచేస్తోంది. ఈ సొసైటీకి అధ్యక్షుడిగా అయిత రమేష్ అను నేను బాధ్యతలు నిర్వహిస్తున్నాను.ఈ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పండుగలు, కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీ,” అని తెలిపారు.అదేవిదంగా “వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాలనీ సభ్యుల నిర్ణయంతోనే పుట్టపాక కిరణ్‌ను వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా మాత్రమే నియమించాం. ఇది తాత్కాలిక పదవి. వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగిసిన వెంటనే ఆ పదవి కూడా ముగిసింది.అయితే, కొందరు వ్యక్తులు కిరణ్ పైన అసత్య ప్రచారం చేస్తూ,ఆయనను సొసైటీ అధ్యక్షుడిగా చూపేందుకు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.అవన్నీ అసత్యాలు. సొసైటీ అసలు అధ్యక్షుడు నేనే,” అని అయిత రమేష్ స్పష్టం చేశారు.అంతకుమించి అపోహలు, తప్పుడు ప్రచారాలు మానుకోవాలని కోరుతూ%ొ%“ఏ ఆరోపణలు చేసినా ముందుగా నిజాలు తెలుసుకోవాలి.మా సొసైటీ పరంగా అనవసరమైన ప్రచారం చేయొద్దు,” అని ఆయన హెచ్చరించారు.

# చిన్న కోర్పుల్ గ్రామానికి దారేది! ఇదేనా

• మృత్యు ఘోష చిన్న కొర్పోల్‌కు దారేది

• నర్సంపేట ఎమ్మెల్యే మాధవ రెడ్డికి వినతి



**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి సమీపంలో ఉన్న చిన్న కొర్పోల్ గ్రామానికి చుట్టూ నాలుగ ఊర్లకు ఉన్న రోడ్డు సౌకర్యం చిన్న కొర్పోల్ గ్రామానికి లేదు గ్రామ ప్రజలు, ప్రతిపక్షాలు నిప్పులు జరుగుతున్న వైనం, అధికార పార్టీ వాళ్లు గట్టిగా అడగలేని గోస! చుట్టూ అడవి దగ్గర లో ఉన్న గ్రామాలకు కూడా రోడ్డు సౌకర్యం బస్సు సౌకర్యం ఉంది, కానీ చిన్న కొర్పోల్ గ్రామానికి ఒకవైపు జలదిగ్బంధం పెద్ద కొర్పోల్ నుండి రావాలంటే మట్టి వాగు అడ్డం. వాగు దాచడం అసంభవం. సూరిపల్లి నుండి రావాలంటే రోడ్డు పరిస్థితి అధ్వానం, మృత్తి ఘోష గ్రామ ప్రజలు మరియు ప్రతిపక్షాలు వచ్చే స్థానిక ఎన్నికలను బహిష్కరించాలని ఆలోచనలో ఉన్నారు. కనీస సౌకర్యాలు లేవు, కనీస రోడ్డు సౌకర్యం లేదు. ఎప్పుడో 15 సంవత్సరాల కింద వేసిన రోడ్డు ,సెల్ఫోన్ టవర్ సెల్ సిగ్నల్ రాదు, పాల ప్యాకెట్లురావు, న్యూస్ పేపరు రానటం వంటివి ఈ గ్రామానికి తెలియదు, మండలంలోని అతి కుగ్రామంగా గూడెం, గా మారింది రాబోయే స్థానిక ఎలక్షన్స్ లో ఎలక్షన్ల బహిష్కరణ లో గ్రామ ప్రతిపక్షాలు ప్రజలు అధికార పార్టీ నాయకులు కూడా సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి దుస్థితిలో ఉన్న గ్రామాన్ని పట్టించుకునే ప్రభుత్వ నాయకులు లేరా ప్రభుత్వాన్ని గ్రామ పరిపాలనను కుంటూ పట్టిస్తున్న వైనం, మండల కేంద్రంలోని అద్వానంగా ఉన్న గ్రామంగా పేరుంది! కనీసం పెళ్లి సంబంధాలు కూడా ఇచ్చే పరిస్థితిలో ఈ చిన్న కోర్పోల్ గ్రామం లో లేదు అంటూ గ్రామ ప్రజలు మరియు ప్రతిపక్షాలు అధికార పార్టీ వాళ్ళు వాపోతున్నారు. ఇకనైనా ఊరు పరిస్థితి మారరేది ఉందా ప్రజా పరిపాలన కాంగ్రెస్ అధికార పార్టీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలోనైనా ఊరు హాలతి మార్చే కోణం కోసం ఊరు ప్రజలు ఎదురు చూపులు




# జర్నలిస్ట్ బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ



**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని నాగారం గ్రామ వాస్తవ్యులు ప్రజాదర్బార్ మండల జర్నలిస్ట్ పొనకంటి రమేష్ తండ్రి పొనకంటి చెన్నమల్లు ఇటీవల మరణించారు. అట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ వాస్తవ్యులు కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వారి కుటుంబానికి మానవత దృక్పథంతో 50 కేజీల బియ్యం పంపిణీ చేసి మానవత్వం చాటుకుని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట పొనకంటి వెంకటయ్య, పొనకంటి వెంకటయ్య, పొనకంటి స్వామి, సింగుడాల వెంకన్న, ఉంద్రాతి రమేష్, తూము యాకంబ్రము ఉన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శనివారం రోజున జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ యాదాద్రి భువనగిరి జిల్లా జి వీరారెడ్డి ఆలేరు తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు మరియు ఓటర్ మ్యాపింగ్ ను పరిశీలించి బిఎల్ఓ మరియు బిఎల్ఓ సూపర్వైజర్లకు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.వీరితోపాటు తహసీల్దార్ ఆంజనేయులు, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

# కార్తీక మాసంలో చేసే దీపారాధన వల్ల ఆధ్యాత్మికంగా ఉన్నతి కలుగుతుంది

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**అంగరంగ వైభవంగా కార్తీక కోటి దీపోత్సవం**

**హాజరైన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్,కౌన్సిలర్‌లు**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 15:** కార్తీక కోటి దీపోత్సవం కేవలం దీపాలు వెలిగించే వేడుకనే కాదని ఇదివెలుగు, శాంతి, అధ్యాత్మికతకు ప్రతీకగా భావించబడే గొప్ప సంప్రదాయ వేడుక అని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.షాద్నగర్ పట్టణంలోని హాజిపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన కార్తీక కోటి దీపోత్సవ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొనారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక కోటి దీపోత్సవం యొక్క ముఖ్య ప్రాముఖ్యత కార్తీక మాసంలో శివుడు,విష్ణువు,కృష్ణుడిని పూజించడం,దీపాలు వెలిగించడం ద్వారా సకలపాపాలు తొలగి,మోక్షం లభిస్తుందని మనందరి నమ్మకమని,కోటి దీపోత్సవం ఒక ఆధ్యాత్మిక ఉత్సవంగా,భక్తి భావాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తుందని అన్నారు.షాద్ నగర్ పట్టణంలో ఇంత భారీ ఎత్తున మహిళాలు అందరూ ఒకే చోట చేరి దీపాలు వెలిగించడం కొరకు నిర్వహకులు చేసిన ఏర్పాట్లు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్,మాజీ కౌన్సిలర్స్ కానుగ అనంతయ్య,,మాధురి నంద కిషోర్, ప్రేమలత యుగేందర్, పాలమాకుల చెన్నయ్య,మరియు నాయకులు చెంది మహేందర్ రెడ్డి,ఎలికట్ట శేరి శ్రీనివాస్ రెడ్డి,లింగం,చత్రపతి శివాజీ కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు..

## బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు నెట్ అందజేత





**తొలి అక్షరం (నవంబర్16) గణపురం:** గణపురం మండల కేంద్రంలోని బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు అవసరమైన నెట్‌ను BJP జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి జిట్ట బోయిన సాంబయ్య అందజేశారు.ఆయన మాట్లాడుతూ "క్రీడలు ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయనీ తెలియచేశారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, మండల నాయకులు మహేష్, మిట్ట కుమారస్వామి, అయిత నరేష్, కుక్కమూడి, రమేష్, మాదాసు మొగిలి గౌడ్, భూక్య హరిలాల్ పాల్గొన్నారు.క్రీడాకారులు రవీందర్, సతీష్, సదయ్య, చందర్ గౌడ్, సాగర్, తిరుపతి, మల్లేష్ యాదవ్, దుర్గయ్య,రాజ్‌కుమార్, ఆర్కే, ఎన్నిల్ల శంకర్, బి. రవి, నరసయ్య మరియు కోచ్ మామిడి శెట్టి రవీందర్ హాజరయ్యారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్రసత్య ప్రసన్నారెడ్డి

**తొలి అక్షరం/రామడుగు నవంబర్ 15:** రామడుగు మండలంగోపాల్ రావుపేట్ కు చెందిన దాసరి రాజమణి కనుకయ్య నూతన ఇందిరమ్మ ఇంటికి గోపాల్ రావుపేట్ తాజా మాజి సర్పంచ్ కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకట్రాంరెడ్డి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సత్యప్రసన్న రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని అన్నారు పేదలకు ఉండడానికి ఇందిరమ్మ ఇళ్లు తినడానికి సన్న బియ్యం ప్రయాణానికి ఉచిత బస్సు ఇంటి వెలుతురు కోసం 200 యూనిట్ల ఉచిత కరెంట్ రెండులక్షల లోపు పేదరైతుల కోసం రుణమాఫి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలరావుపేట కార్యదర్శి శ్రీనువాస్ ఇందిరమ్మ కమిటి సభ్యులు రేణికుంట బాపు రాజునేరెళ్ల కవిత రాజుశ్రీనివాస్ అలువాల రేణుక తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మోడల్ సాధించిన జానకి దేవికి సన్మానం



**తొలి అక్షరం/రామడుగు నవంబర్ 15:** రామడుగు మండలం గోపాల్రావుపేటలోనిశ్రీ ప్రగతి పాఠశాలలోఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు జానకి దేవి ఇంగ్లీష్ విభాగంలో 2019-20 బ్యాచ్ లో శాతవాహన యూనివర్సిటీ నుండి మాస్టర్ డిగ్రీ లో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ గోల్డ్ మెడల్ ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. శనివారం శ్రీ ప్రగతి పాఠశాలలో గోల్డ్ మేడం సాధించిన జానకి దేవిని పాఠశాల యాజమాన్యం శాలువా కప్పిసన్మానం చేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ ప్రిన్సిపాల్ మునీందర్ రెడ్డి డైరెక్టర్స్ శ్రీనివాస్ రెడ్డి భూమయ్య గోవర్ధన్ రెడ్డి తిరుపతి గౌడ్ రాజు ఇంచార్జెస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో వివాహ వేడుకకు హాజరైన ఎంపీ రఘునందన్ రావు...

**తొలి అక్షరం/రామడుగు నవంబర్ 15:** కరీంనగర్ పట్టణంలోని వి కన్వెన్షన్‌లో శనివారం రాత్రి జరిగిన వివాహ మహోత్సవానికి బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాజరయ్యారు. మగ్దుంపూర్ గ్రామానికి చెందిన బల్మూరి ప్రసాద్ రావు కుమారుడు కార్తీక్ రావు%-%అమూల్య వివాహ వేడుకలో పాల్గొన్న ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు శ్రీధర్ రావు కూడా పాల్గొన్నారు.



# ఇల్లు పంచేంతవరకు పోరాటం ఆగదు

**సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఎం.డి. యాకుబ్**

**రెండో రోజు రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ, ఎస్ఎఫ్ఐ మండల కమిటీలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ వస్తం) నవంబర్ 15:** తొర్రూర్ పట్టణ కేంద్రంలో పూర్తయిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన పేదలకు పంచేవరకు పోరాటం ఆగదని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఎం.డి యాకుబ్ లు అన్నారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి రెండో రోజు రిలే దీక్షలకు పూలమాలలు వేసి వారు ప్రారంభించారు. అనంతరం సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ ,ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కమిటీలు సంఘీభావం అనంతరం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో దీక్షలను ఉద్దేశించి,సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్ ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ, తొర్రూర్ లో గత రెండు సంవత్సరాల క్రితం పూర్తయిన 280 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచకుండా దున్నపోతు మీద వర్షం కురిసినట్టు ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఎద్దేవా చేశారు. గత ఏడు నెలలుగా దశలవారీగా ధర్నాలు, నిరసనలు చేస్తూ, వినతి పత్రాలు ఇస్తున్న అధికారులకు ప్రజాప్రతినిధులకు కనిపించడం లేదా అని విమర్శించారు. మహిళలందరూ కలిసి మహిళా ఎమ్మెల్యే ని గెలిపించుకుంటే మహిళల వద్దకు వచ్చి హామీలు కూడా ఇచ్చిన దాఖలాలు లేవని వారు అన్నారు. ప్రభుత్వం ఎన్ని బూటకపు మాటలు చెప్పి దాటే వేసినా కూడా పేదలు ఊరుకునే పరిస్థితి లేదని, ఇండ్లు పంచెంతవరకు పోరాటం ఆగదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. రెండవ రోజు నిరాహార దీక్షలకు సంఘీభావంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న, జిల్లా నాయకులు అమీర్ లు మాట్లాడుతూ, సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని భవిష్యత్తులో ఇల్లు పంచకపోతే నిరుపేదలతో కలిసి పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. పేదలందరూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని చేసేటువంటి న్యాయమైన పోరాటానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని, ఇంతమంది పేదలు గత ఏడు నెలలుగా రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యేకు చలనం లేకపోవడం చాలా విడ్డూరమని వారు ఈ సందర్భంగా ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని వారు ఈ సందర్భంగా లేనియెడల అన్ని పక్షాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూర్ మండల కమిటీ సభ్యులు డోనక దర్గయ్య, జమ్మల శ్రీను, దొమ్మటి సోమయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, పంపాన శోభ, రెడ్డబోయిన అరుణ శ్రీలత, రేణుక, వసంత, హామీల, సమీనా, గద్దల మంజుల, రాధా, ఎడ్ల ధర్మయ్య, గద్దల సాయిలు, కృష్ణ, నరేష్, శ్రీను, యాకన్న, భరత్, పుష్ప, భాగ్య, మంజుల, లక్ష్మి, శోభ, గౌసియా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే వికాసం: పట్టణ ఎస్హెచ్వో గట్ల మహేందర్ రెడ్డి



**బాల్యం నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలి: రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 15:** జీవితానికి విద్యతోనే వికాసం ఏర్పడుతుందని పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు. బాల్యం నుండే విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకుంటే భవిష్యత్తు బంగారు మయముగా ఉంటుందని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య అన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో గల లండన్ కిడ్స్ ప్రీ అండ్ ప్రైమరీ పాఠశాలలో బాలల దినోత్సవం ఉత్సవాలను ఎంతో ఆనందంగా, విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం జీవితానికి పునాది లాంటిదని, దానిని సరియైన మార్గంలో తీర్చిదిద్దినప్పుడే భవిష్యత్తులో వారి జీవితం సమాజానికి ఉన్నత సేవలు అందించే విధంగా ఉంటుందని తెలిపారు. బాల్య దశనుండే క్రమశిక్షణ గల విద్యార్థులుగా తీర్చి దిద్దినందుకు ఉపాధ్యాయులు వారిపట్ల ప్రత్యేక దృష్టి సారించినప్పుడు పాఠశాలకే కాకుండా, సమాజానికి, దేశానికి ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దిన వారవుతారని తెలిపారు. చిన్నపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడమంటే అది కత్తి మీద సామ్లాంటిదని, ఉపాధ్యాయులు ఓర్పుతో, నేర్పుతో, సహనంతో ఉన్నప్పుడే వారిని సరైన ప్రయోజకులుగా చేయగలుగుతారని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం చిన్నారులు వివిధ వేషధారణతో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫ్యాన్సీ డ్రెస్ పోటీలో పాల్గొని తమ సృజనాత్మకతను ఆవిష్కరించారు. పిల్లలు వేస్ట్ మెటీరియల్స్‌తో చేసిన వేషధారణలు, సామాజిక సందేశాలు మరియు పర్యావరణ పరిరక్షణ వంటి థీమ్స్‌తో అందరిని ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో పిల్లలు ఎంతో యాక్టివ్‌గా పాటలు, నృత్యాలు, ప్రసంగాలు వంటి వివిధ కార్యక్రమాల్లో పాల్గొని స్టేజ్‌ను సందడిగా మార్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రైవేట్ టీచర్స్ యూనియన్ అధ్యక్షులు గందు మురళి,వినాయక హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రాంబాబు, డాక్టర్ పద్మ,ట్రాఫిక్ అరుణ్ కుమార్,భజన్‌లాల్, సబ్ ఇన్స్పెక్టర్ మురళి, అతిథులు పిల్లల ప్రతిభను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు పిల్లల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పాఠశాల నిర్వహణ కీలక పాత్ర పోషించింది:కరస్పాండెంట్ బూర పూర్ణ చందర్%ఽ%బూర తరుణ్ కూమార్,ప్రిన్సిపల్స్ హిమబిందు, అరుణ,అవసరమైన మార్గదర్శకాలు, ప్రోత్సాహం అందించి కార్యక్రమం విజయవంతం అయ్యేలా చేశారు.లండన్ కిడ్స్ ప్రీ అండ్ ప్రైమరీ స్కూల్ లో విద్యతో పాటు పిల్లల నైపుణ్యాలు, సృజనాత్మకతను అభివృద్ధి చేసే కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.


# ఇనుగుర్తిలో భద్రతకు కొత్త శకం - 20 సోలార్ నిఘా నేత్రాలతో గ్రామం అభివృద్ధి దిశగా దూసుకెళ్తోంది



**ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా సోలార్ నిఘా నేత్రాల ప్రారంభం - దాత శోభన్ బాబుకు ఘన సత్కారం**

**ఎస్సై గంగారపు కరుణాకర్ హెచ్చరిక - చట్టవ్యతిరేక చర్యలకు గ్రామంలో స్థానం లేదు**

**ఇనుగుర్తి ప్రభుత్వ హై స్కూల్‌లో చదివి, అదే గ్రామానికి సేవ చేస్తున్న శోభన్ బాబు హృదయాన్ని హత్తిన ప్రసంగం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి నవంబర్ 15:** ఇనుగుర్తి గ్రామం శనివారం నాడు అభివృద్ధి, భద్రత రంగాల్లో ఒక అద్భుత ముందడుగు వేసింది. గ్రామం శాంతి, సురక్షితతను పెంపొందించే దిశగా దాత భూక్య శోభన్ బాబు రూ.2.55 లక్షల విలువగల 20 సోలార్ నిఘా నేత్రాలను తమ గ్రామానికి అంకితం చేశారు. ఈ ఆధునిక వ్యవస్థను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఘనంగా ప్రారంభించారు. సోలార్ శక్తి ఆధారంగా పనిచేసే ఈ నిఘా కెమెరాలు గ్రామంలో 24 గంటల భద్రతా వ్యవస్థను అభివృద్ధి చేస్తాయని అధికారులు తెలిపారు.రైతు వేదికలో జరిగిన సభలో ఎమ్మెల్యే శోభన్ బాబును శాలువాతో సత్కరిస్తూ మాట్లాడుతూ"ఇనుగుర్తి అనేది చరిత్ర, సంస్కృతి కలబోతైన గ్రామం. ఇక్కడ జరుగుతున్న ప్రతి మంచి కార్యక్రమం యువతకు ఆదర్శం. గ్రామం భద్రతను మెరుగుపరచేందుకు ఈ నిఘా నేత్రాల ఏర్పాటు చాలా పెద్ద ముందడుగు. చట్టవ్యతిరేకంగా వ్యవహరించే ఎవరినీ ఉపేక్షించం," అని స్పష్టం చేశారు.శోభన్ బాబు అద్భుత ప్రసంగం తన హృదయాన్ని హత్తుకునే మాటలతో సభను కట్టిపడేశారు.ఆయన మాట్లాడుతూ నేను పెరిగిన చోటు%ౕ%ఇనుగుర్తి ప్రభుత్వ హై స్కూల్‌లో నేర్చుకున్న విద్య, విలువలు నన్ను నేటి స్థితికి తెచ్చాయి. నాకు అన్నీ ఇచ్చిన ఈ గ్రామానికి తిరిగి ఏదైనా చేయడం నా బాధ్యత. ఇదే ఆ భావంతో ఈ నిఘా కెమెరాలు అందిస్తున్నాను. ఎమ్మెల్యే దృష్టిలో ఉండే ప్రతి అభివృద్ధి కార్యక్రమం నా వంతు పాత్రను ఎంతో గర్వంగా నిర్వర్తిస్తాను. గ్రామం అభివృద్ధి చెందాలి%ౕ% గ్రామం సురక్షితంగా ఉండాలి%ౕ% ఇదే నా సంకల్పం," అని భావోద్గారంతో చెప్పారు.శోభన్ బాబు మాట్లాడిన ప్రతి మాట గ్రామ ప్రజల హృదయాలను తాకింది. ఆయన గ్రామానికి చూపుతున్న నిబద్ధత, సేవా భావం అందరికీ ఆదర్శంగా నిలిచిందని పాల్గొన్న వారు అభినందించారు.ఎస్సై గంగారపు కరుణాకర్ మాట్లాడుతూ"నిఘా నేత్రాల ఏర్పాటు గ్రామంలో చట్టవ్యవస్థను కాపాడటానికి అత్యంత ముఖ్యమైనది. ఇకపై ఎలాంటి చట్టవ్యతిరేక చర్యలకు గ్రామంలో స్థానం లేదు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు," అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా%-%మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు సమాజానికి అపాయం - మేడిపల్లి ఆశ్రమ పాఠశాలలో అవగాహన కార్యక్రమం

**చిన్నారుల కోసం 1098 టోల్ ఫ్రీ ఏర్పాటు**

**విద్యార్థులకు అప్రమత్తత సూచనలు"**

**తొలిఅక్షరం (నవంబర్ 16) భూపాలపల్లి:** మేడిపల్లి ఆశ్రమ పాఠశాలలో శనివారం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు బాల్యవివాహాల వల్ల వచ్చే ప్రమాదాలు,చట్టపరమైన శిక్షలు,మరియు 1098 టోల్ ఫ్రీ నెంబర్ యొక్క ఉపయోగం గురించి స్పష్టంగా వివరించారు.**సంక్షేమ అధికారి మల్లేశ్వరి-:** సంక్షేమ అధికారి మల్లేశ్వరి మాట్లాడుతూ బాల్యవివాహాలు చిన్నారుల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీసే సామాజిక సమస్య అని అన్నారు.చట్టపరంగా బాల్యవివాహాలు నేరమని, అలాంటి ఘటనలను వెంటనే నిరోధించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు తెలియజేశారు.ప్రమాదంలో ఉన్నప్పుడు సహాయం అవసరమైనప్పుడు1098 చిన్నారుల టోల్ ఫ్రీ నంబర్‌ను వెంటనే సంప్రదించాలని సూచించారు.సిడిపిఓ రాధిక:-"అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే 1098కు సమాచారం ఇవ్వాలి"**మహాదేవపూర్ సిడిపిఓ రాధిక-** చిన్నారులపై వేధింపులు, వివాహ ఒత్తిడి, అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే స్పందించడం అత్యంత ముఖ్యమని చెప్పారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి చిన్నారుల రక్షణలో ముందుండాలని సూచించారు.**సిఎచ్ఎల్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి:-** "చిన్నారుల భద్రత, హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యమే" చిన్నారుల విద్య, ఆరోగ్యం, భద్రత, హక్కుల పరిరక్షణపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.పిల్లలు ఎటువంటి సమస్య ఎదురైతే భయపడకుండా 1098కు ఫోన్ చేయాలని సూచించారు.కార్యక్రమంలో అనూష, ప్రధానోపాధ్యాయులు ఎం. చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అధికారులు విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి, చిన్నారుల రక్షణలో అవగాహన పెంపు అవసరాన్ని వివరించారు.



# షాద్‌నగర్‌లో తెలంగాణ జాగృతి ‘జనం బాట’ కార్యక్రమం

**ఈనెల 20 షాద్నగర్లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పర్యటన**

**షాద్ నగర్-జెపి దర్గా-తొమ్మిది రేకుల-కేశంపేట్ పర్యటన**

**అధికార పార్టీకి ప్రధాన ప్రతిపక్షం తెలంగాణ జాగృతి**

**రంగారెడ్డి జిల్లా జాగృతి జిల్లా అధ్యక్షుడు కాపాటి పాండురంగారెడ్డి ,నియోజకవర్గ ఇన్ఛార్జ్ సీమల రమేష్ పిలుపు**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 15:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో ‘జాగృతి జనం బాట’ కార్యక్రమం షాద్‌నగర్‌లో ఈ నెల 20న జరగనుంది. ఈ కార్యక్రమం షాద్‌నగర్, జెపి దర్గా, తొమ్మిది రేకుల, కేశంపేట్ ప్రాంతాల్లో నిర్వహించబడుతుంది. షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో నియోజకవర్గ జాగృతి ఇన్‌చార్జ్ సీమల రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షుడు కాబట్టి పాండురంగారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా శ్రీనివాస్, రాష్ట్ర యువజన అధ్యక్షులు కంచర్ల శివారెడ్డి,రాష్ట్ర మైనార్టీ యువజన అధ్యక్షుడు ఎండి ముస్తఫా హాజరై మాట్లాడారు.తెలంగాణ జాగృతి ‘జనం బాట’ కార్యక్రమం 2025 అక్టోబర్ 25 నుండి 2026 ఫిబ్రవరి 13 వరకు తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో నాలుగు నెలల పాటు కొనసాగనుంది.సామాజిక తెలంగాణ సాధన లక్ష్యంగా ఈ యాత్ర జరుగుతోంది. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత షాద్‌నగర్‌తో పాటు దూసకల్, తొమ్మిది రేకుల, కేశంపేట్‌లలో పర్యటించి ప్రజలతో సమావేశమవుతారు.ప్రధానంగా ఈ అంశాలను ప్రస్తావించనున్నారని , జన సమస్యలను తెలుసుకుని తమ గలాన్ని గట్టిగా వినిపించేందుకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం,ట్రిబుల్ ఆర్ రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకోవడం,తెలంగాణ ప్రజల సమస్యలను వినిపించే వేదికగా జాగృతి నిలవడం,ప్రశ్నించే శక్తిగా తెలంగాణ జాగృతి పనిచేస్తుందన్నారు. సీమల రమేష్ మాట్లాడుతూ...నాలుగు నెలలుగా 33 జిల్లాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని, రంగారెడ్డి జిల్లాలో షాద్‌నగర్ ప్రాంతంలో ఈ కార్యక్రమం మరింత పెద్ద ఎత్తున నిర్వహించబడుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి కారణం ప్రజల కన్నీళ్లని ఆరోపించారు. పర్యటనలో అడుగడుగున ప్రజలు జాగృతికి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.తెలంగాణ జాగృతి ప్రధాన ప్రతిపక్షంగా పనిచేస్తూ, సామాజిక తెలంగాణ సాధన కోసం కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పటి పాండురంగారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల శ్రీనివాస్, జిల్లా జాగృతి కంచర్ల శివారెడ్డి, రాష్ట్ర తెలంగాణ యువజన అధ్యక్షుడు,తెలంగాణ జాగృతి రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు ఎండి ముస్తఫా,తెలంగాణ జాగృతి షాద్‌నగర్ ఇన్‌చార్జ్ కురమ సీమల రమేష్,తెలంగాణ జాగృతి నాయకులు ఆంజనేయులు,బాబురావు, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ బంధానికి నమ్మకమే శక్తి

**- నమ్మకం పునాదిగా జీవిత సౌధం నిర్మించుకోవాలి**

**- టివైజేఎఫ్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ తనుగుల జితేందర్ రావు**

**- నూత దంపతులను ఆశీర్వదించిన జితేందర్ రావు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్15:** నూతన దాంపత్య జీవిత ప్రయాణంలో వివాహ బంధానికి నమ్మకమే శక్తి అని టివైజేఎఫ్ అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ తనుగుల జితేందర్ రావు పేర్కొన్నారు.శనివారం హైదరాబాద్ నగర పరిధిలో జిల్లెలగూడలోని హెూటల్ స్వాగత్ గ్రాండ్ కన్వెన్షన్ భాస్కర హాల్లో సాయికృష్ణ, లక్ష్మిమేఘనల శుభ వివాహ వేడుక నగరంలో ఘనంగా జరిగింది.ఆహ్వానితులు కన్నంరాజు వెంకటేశ్వరరావు,శైలజల ఆహ్వానం మేరకుఈ వేడుకకు హాజరైన తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టివైజేఎఫ్) అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ తనుగుల జితేందర్ రావు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా జితేందర్ రావు మాట్లాడుతూ...వివాహం అనేది కేవలం రెండు మనసుల కలయిక కాదని అదొక కలల ప్రయాణం అని అభివర్ణించారు.నమ్మకం పునాదిగా జీవిత సౌధం నిర్మించుకోవాలని దాంపత్య జీవితంలో పాటించాల్సిన కీలక సూత్రాలను ఆయన వివరించారు.జీవిత సౌధం నిలబడాలంటే, భార్యాభర్తల మధ్య నమ్మకం అనే పునాది అత్యంత బలంగా ఉండాలనీ అన్నారు. ప్రేమతో పాటు, ఒకరి అభిప్రాయాలకు, వ్యక్తిత్వానికి గౌరవం ఇవ్వడం ద్వారానే బంధం శాశ్వత శక్తిని పొందుతుందని పేర్కొన్నారు. సాయికృష్ణ, లక్ష్మిమేఘనల దాంపత్య జీవితం సిరిసంపదలతో పాటు, నిత్య శాంతి, సంతృప్తితో నిండి ఉండాలని ఆకాంక్షిస్తూ ఆయన శుభాశీస్సులు తెలిపారు.

# బీసీ సేనలో చీలిక... షాద్‌నగర్ నాయకుల సంచలన ఆరోపణలు

**● ఒక్క మహిళ కామెంట్‌తోనే వందల మందిని దూరం చేసిన నాయకత్వం ● బర్క కృష్ణ నియంతృత్వమే విభేదాలకు కారణం బహిష్కృత నేతల విమర్శలు ● బీసీ సేన అంటే ఆ నలుగురేనా... కత్తి చంద్రశేఖర అప్ప**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 15:** బీసీ సేనలో అంతర్గత కలహాలు చివరకు పెద్ద పగగా మారాయి. ఒక మహిళా నాయకురాలి వివాదాస్పద వ్యాఖ్యలను ప్రశ్నించినందుకు తమపై బహిష్కరణలు విధించడం ఆశ్చర్యకరమని, నిజానికి ఒక్కరి పొరపాటు మీద వందల మందిని శిక్షించడం బీసీ సేనకు భిన్నమైన ధోరణి అని షాద్‌నగర్ బహిష్కృత నాయకులు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు.గత ఐదు రోజులుగా బీసీ సేన మహిళా నాయకురాలు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారటం, ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని చెప్పినందుకు పెద్ద ఎత్తున తమపై చర్యలు తీసుకున్న తీరు సరైనది కాదని నాయకులు పేర్కొన్నారు. సంఘాన్ని బలోపేతం చేయడాని గ్రామ గ్రామాల్లో కమిటీలు కమిటీలను నిర్వహించాం. తప్పు చేసిన నేతల్ని విడిచి ఏ తప్పూ చేయని మమ్మల్ని బహిష్కరించడం ఏ న్యాయం” అని వారు ప్రశ్నించారు.**బీసీ సేన అంటే ఆ నలుగురేనా** బర్క కృష్ణ, సదర్ శ్రీను, జయ, గిరిల చుట్టూ తిరిగే సంఘం ఇప్పుడు సామాన్య కార్యకర్తల్ని పక్కన పెడుతోందని నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. **నీ బెదిరింపులకు భయపడం%ొ%ఏకపక్ష ధోరణి మంచిది కాదు.** బీసీ సేన విస్తృత పరిచే సమయంలో తానే నిత్యం కష్టపడి ఎంతోమందిని సంఘంలో చేర్చానని, కానీ ఇప్పుడు నియంతృత్వ ధోరణితో బర్క కృష్ణ యాదవ్ విభేదాలను పెంచుతున్నాడని కత్తి చంద్రశేఖరప్ప అన్నారు. సంఘాన్ని నడిపించేవాడు నాయకుడు. కాని ఇప్పుడు చీల్చేది నాయకత్వం అయింది. చిన్న విషయాన్ని గొడ్డలి దాకా తీసుకెళ్లాడు. నీ బెదిరింపులకు భయపడేవాళ్లం కాదని అతను హెచ్చరించారు. అవసరం లేని విషయాన్ని పెద్ద వివాదంగా మార్చి, ఒక మహిళా నేత మాటను పట్టుకుని వందల మందిని దూరం చేయడం బీసీ సేన చరిత్రలో ఎప్పుడూ జరగలేదని చంద్రశేఖర్ అన్నారు.బీసీల ఐక్యతను నాశనం చేస్తున్నది నాయకత్వమే. ఇప్పుడు బీసీ సేనను ఆ నలుగురు నడుపుతున్నట్టు తయారైందని పేర్కొన్నారు. **వార్డు మెంబర్‌గా కూడా నువ్వు గెలవలేవు.మేకల వెంకటేష్ ఫైర్** బర్క కృష్ణ యాదవ్ నీకు ఇక్కడ గుర్తింపు మా వల్లే వచ్చింది. నువ్వు మా ఊరిలో వచ్చి పెత్తనం చేయడం, మమ్మల్ని బహిష్కరించడం సహించము. నువ్వు వార్డు మెంబర్‌గా గెలిస్తే నేను గుండు కొట్టించుకుంటా అని మేకల వెంకటేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. **నా పేరుతో మానసిక వేధింపులు%ొ% బహిరంగ క్షమాపణ చెప్పాలి.స్రవంతి డిమాండ్** నేను ఏ తప్పూ చేయకుండా సోషల్ మీడియాలో నా పేరు పెట్టి అప్రతిష్టకు గురిచేశారు. తప్పుడు ప్రచారం చేసిన నాయకులు నాకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేకపోతే నేను వెనక్కి తగ్గనని తెలిపారు. **బర్క కృష్ణ లాంటి పుట్టగొడుగు నాయకులు ఎన్నో చూశాం.గడ్డమీది రమేష్** సంఘాన్ని విచ్ఛిన్నం చేసే నాయకత్వం మాకు అవసరం లేదు. వాస్తవాలు తెలుసుకోకుండా నిర్ణయాలు తీసుకుంటే సంఘం నిలబడదు. ఇలాంటి సంఘాలు చాలానే చూశామని రమేష్ విమర్శించారు. **దమ్ముంటే మా తప్పు నిరూపించు%ొ% మీడియా ముందు కూర్చుందాం.జివ్వ సుధాకర్ సవాల్** ఒక మహిళా మాటలు నమ్మి మమ్మల్ని ఆగం చేయడానికి ప్రయత్నం చేశావ్. దీటుగా దీటుగా ఎదుర్కొంటాం. గట్టి గుణపాఠం చెప్తాం.దమ్ముంటే మా తప్పు నిరూపించు. మాకు ఎప్పటి నుండో ప్రజల్లో గుర్తింపు ఉంది.అది నువ్వు ఇచ్చింది కాదని జివ్వ సుధాకర్ సవాల్ విసిరారు. **సంఘంలో క్రమశిక్షణ నువ్వే పట్టించుకోవడం లేదు.చిల్లర చేష్టలు మానుకో.శంకర్ విమర్శలు** పట్టణ అధ్యక్షుడు ఉన్నా కూడా తెలియకుండా మీట్‌లు పెట్టడం, కోర్ కమిటీలు ఏర్పాటు చేయడం ఎలా చిల్లర రాజకీయాలు చేసి సంఘాన్ని బలహీనపరుస్తున్నారని శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. **నీలాంటి పుట్టగొడుగు సంఘాలు ఎన్నో చూసాం.ఆవుల ఆంజనేయులు** ఆర్ కృష్ణయ్యను ఆదర్శంగా తీసుకుని బీసీ సంఘాలు పనిచేస్తున్నాయి. కానీ నీలాంటి పుట్టగొడుగు సంఘాలు బీసీలను మోసపరచడానికే అని ఆవుల ఆంజనేయులు విమర్శించారు. **బీసీలను బహిష్కరించిన నువ్వు%ొ%బీసీలకు న్యాయం ఎలా చేస్తావు.నర్సింలు వ్యాఖ్యలు** తానే బీసీ వర్గానికి చెందిన వాడిని%ొ% తోటి బీసీలను తొలగించడం దురదృష్టకరమని నర్సింలు అన్నారు.బీసీ సేనలో నాయకత్వంపై అసంతృప్తి పెద్ద ఎత్తున పెరిగింది.మాపై సస్పెన్షన్ కాదు%ొ% బర్క కృష్ణను మేమే బహిష్కరిస్తున్నాం అంటూ నాయకులు స్పష్టం చేశారు. ఒక్క మహిళా నేత వ్యాఖ్యలపై నిలదీస్తే వందల మందిని బహిష్కరించే పరిస్థితి ఎలా వచ్చిందన్నది ఇప్పుడు బీసీ సేనలో పెద్ద ప్రశ్నగా మారింది.ఈ కార్యక్రమంలో బీసీ నేతలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ నేషనల్ ఖోఖో జోన్ , అద్లెట్స్ స్టేట్ మీట్‌కు సెలెక్ట్ అయిన షాద్ నగర్ జోన్ క్రీడాకారులు

**క్రీడాకారులకు భారీ నజరానా**

**విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్‌లు ప్రధానం**

**తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి వెంకట్రాం రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 15:** ఇంటర్ నేషనల్ ఖో ఖో జోన్ , అద్లెట్స్ స్టేట్ మీట్ కు సెలెక్ట్ అయిన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ జోన్ క్రీడాకారులకు భారీ నజరానా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్ లు ప్రధానం తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో డ్రస్ ల అందజేత ముఖ్య అతిథిగా హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ 69వ SGFI షాద్ నగర్ జోన్ నుండి అద్భుతమైన ప్రతిభ కనపరచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మన రంగారెడ్డి జిల్లా 80 మంది క్రీడాకారులకు టి షర్ట్ రూ. 5000 పారితోషికం, అలాగే ఇంటర్ జోనల్ కోకో పోటీలకు సెలెక్ట్ అయినా క్రీడాకారులకు రూ.10 వేలుశాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ శ్రీ వీర్లపల్లి శంకర్ క్రీడాకారులకు అందజేశారు. రాష్ట్రస్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనపరచి జాతీయ స్థాయి కి ఎంపిక కావాలని వారు క్రీడాకారులను ఆశీర్వదించి అభినందించారు. అలాగే షాద్ నగర్ జోన్ నుండి ఇంటర్ జోనల్ కోకో పోటీలకు 48 మంది క్రీడాకారులకు టి షర్ట్స్ ను అలాగే రాష్ట్ర స్థాయికి ఎన్నికై 80 మంది క్రీడాకారులకు తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి.వెంకట్రాంరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందించారు కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, ఫరూఖ్ నగర్ మండల ఎం ఈ ఓ మనోహర్, జోనల్ సెక్రెటరీ బాలయ్య, మాజీ జోనల్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి,రమేష్ పిడి, శ్రీను పీడీ పాల్గొన్నారు

# అవతార్-3 వచ్చేస్తోంది..
## రికార్డు స్థాయిలో రన్ టైమ్!



హాలీవుడ్ సంచలన దర్శకుడు జేమ్స్ కామెరూన్ సృష్టిస్తున్న దృశ్య కావ్యం 'అవతార్' సిరీస్‌కు సంబంధించి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ ఫ్రాంచైజీలో మూడో భాగంగా రానున్న 'అవతార్: ఫైర్ అండ్ ఆష్' సినిమా రన్‌టైమ్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం ఏకంగా 3 గంటల 15 నిమిషాల (195 నిమిషాలు) నిడివితో రానుండటం విశేషం. దీంతో 'అవతార్' సిరీస్‌లోనే ఇది అత్యంత అధిక నిడివి గల చిత్రంగా రికార్డు సృష్టించనుంది.
గతంలో వచ్చిన 'అవతార్' (2009) మొదటి భాగం 2 గంటల 58 నిమిషాలు ఉండగా, రెండో భాగం 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' 3 గంటల 12 నిమిషాల నిడివితో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు మూడో భాగం అంతకుమించిన నిడివితో రాబోతోంది. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 2025 డిసెంబర్ 19న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పండోరా గ్రహం నేపథ్యంలో సాగే ఈ కథలో ఈసారి ఓ కొత్త విలన్‌ను పరిచయం చేయబోతున్నారు. 'వరాంగ్' అనే ఈ పాత్రలో నటి ఊనా చాప్లిన్ కనిపించనుంది. పండోరా జీవధార అయిన ఐవా ను వ్యతిరేకించే తొలి నావి పాత్ర ఇదే కావడం కథలో కీలక మలుపు కానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు జేమ్స్ కామెరూన్ మాట్లాడుతూ.. "గత భాగాలతో పోలిస్తే ఇది మరింత ఉత్కంఠభరితంగా, భావోద్వేగభరితంగా, భారీ స్థాయిలో ఉంటుంది" అని తెలిపారు. సామ్ వర్తింగ్టన్, జోయ్ సల్డానా, సిగోర్నీ వీవర్, కేట్ విన్‌స్లెట్ వంటి పాత తారాగణంతో పాటు కొత్తగా ఊనా చాప్లిన్ కూడా ఈ చిత్రంలో భాగమయ్యారు.

# హైదరాబాదులో గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్
## 2027 వేసవిలో రిలీజ్

యావత్ భారత సినీ ప్రపంచం అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లోని ప్రతిష్టాత్మక చిత్రానికి సంబంధించిన అతిపెద్ద అప్‌డేట్ వచ్చేసింది. ఎన్నో ఏళ్లుగా ఊరిస్తున్న ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ఖరారు చేసింది. ఈ భారీ యాక్షన్ అడ్వెంచర్‌ను 2027 వేసవి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో శనివారం అట్టహాసంగా నిర్వహించిన 'గ్లోబ్‌ట్రాటర్' ఈవెంట్‌లో ఈ కీలక ప్రకటన చేశారు.
ఈ కార్యక్రమాన్ని శ్రీ దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్ నారాయణ, యువ నిర్మాత ఎస్.ఎస్. కార్తికేయ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత కేఎల్ నారాయణ మాట్లాడుతూ 15 ఏళ్ల తన నిరీక్షణను పంచుకున్నారు. "పదిహేనేళ్ల క్రితం రాజమౌళిగారితో సినిమా చేద్దామని అడిగాను, ఆయన వెంటనే ఒప్పుకున్నారు. కానీ ఇంత సమయం పడుతుందని మేమిద్దరం ఊహించలేదు. ఈ మధ్యలో ఆయనకు 'ఈగ', 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' వంటి భారీ విజయాలు వచ్చాయి. దర్శకుడిగా ఎంతో



ఎత్తుకు ఎదిగినా, అప్పుడు ఎలా ఉన్నారో ఇప్పుడూ అలాగే ఉన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు ఆయనకు ధన్యవాదాలు. సూపర్‌స్టార్ కృష్ణగారి లాగే మహేశ్ బాబు కూడా నిర్మాతల హీరో. ఇన్నేళ్లు ఓపికగా ఎదురుచూశారు. ఈ సినిమాలో భాగమైనందుకు ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్, మహేశ్ బాబు గారికి కృతజ్ఞతలు" అని తెలిపారు. ఈ సినిమా సహ నిర్మాత, రాజమౌళి-రమా దంపతుల తనయుడు కార్తికేయ మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. "ఇంత పెద్ద ప్రాజెక్ట్ ఇంత త్వరగా వస్తుందని నేను ఊహించలేదు. ఇందులో పనిచేస్తున్న వారందరూ లెజెండ్స్. ఇది నాకు దక్కిన అదృష్టం. ఈ సినిమాతో భారతీయ సినిమాను ప్రపంచ స్థాయికి, ప్రపంచ ప్రేక్షకులను భారత సినిమా వైపు చూసేలా చేస్తున్నాం. ఈ ప్రాజెక్ట్ కోసం 15 ఏళ్లు వేచి చూసిన కేఎల్ నారాయణ గారికి నా ధన్యవాదాలు" అని కార్తికేయ అన్నారు. ఆయన మాటలకు తల్లి రమా రాజమౌళి కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడున్న వారిని కదిలించింది. ప్రముఖ రచయిత, రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ ఈ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేశారు. ఆయన మాట్లాడుతూ, "ఈ సినిమాకు సంబంధించిన కొన్ని యాక్షన్ సన్నివేశాలను చూశాను. అందులో సీజీ లేదు, డబ్బింగ్ లేదు, రీ-రికార్డింగ్ కూడా లేదు. అయినా మహేశ్ నటనను చూసి మంత్రముగ్ధుడిని అయిపోయాను. అదొక మరచిపోలేని అనుభూతి. కొన్ని సినిమాలను మనుషులు తీస్తారు, కానీ కొన్ని సినిమాలు దైవ నిర్ణయం వల్ల రూపుదిద్దుకుంటాయి. రాజమౌళి గుండెపై హనుమంతుడు ఉన్నాడు. ఆయనే కర్తవ్యాన్ని బోధిస్తూ ఈ ప్రాజెక్టును మా ద్వారా నడిపిస్తున్నాడు" అంటూ సినిమా స్థాయిని, మహేశ్ నటనలోని తీవ్రతను కొనియాడారు. ఈ భారీ బడ్జెట్ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈ ప్రకటనలతో సినిమాపై ఉన్న అంచనాలు రెట్టింపయ్యాయి.

# ఐబొమ్మ నిర్వాహకుడు అరెస్ట్..

టాలీవుడ్ నిర్మాతలకి కొన్నాళ్లుగా చుక్కలు చూపిస్తున్న వెబ్‌సైట్ ఐబొమ్మ. ముఖ్యంగా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని విచ్చలవిడిగా ఆన్‌లైన్‌లో తమ వెబ్‌సైట్‌లో పెట్టేస్తుంది ఐబొమ్మ. ఎన్నిసార్లు నిర్మాతలు దీనిపై ఫిర్యాదు చేసినా ఇప్పటివరకూ ఐబొమ్మ కీలక నిర్వాహకుల్ని మాత్రం పోలీసులు పట్టుకోలేకపోయారు. అయితే తాజాగా ఈ కేసులో బిగ్గెస్ట్ బ్రేక్ వచ్చింది. ఐబొమ్మ కీలక నిర్వాహకులు ఇమ్మడి రవిని తాజాగా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దమ్ముంటే పట్టుకోరా షెకావత్.. పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్".. అనే డైలాగ్ పుష్ప 2లో ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. అయితే ఇదే రేంజ్‌లో తెలంగాణ పోలీసులకి గతంలో ఐబొమ్మ వార్నింగ్ ఇచ్చింది. మమ్మల్ని పట్టుకోవాలని చూస్తే మా దగ్గరున్న ఎంతోమంది సమాచారాన్ని లీక్ చేస్తామంటూ పోలీసులకే ఓపెన్ వార్నింగ్ ఇచ్చారు ఐబొమ్మ నిర్వాహకులు. అయితే ఈ వార్నింగ్‌ని అంతే సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ పోలీసులు అప్పటి నుంచి ఐబొమ్మ నిర్వాహకుల్ని పట్టుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తానికి ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. ఐబొమ్మ నిర్వాహకుడు



ఇమ్మడి రవిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. కూకట్‌పల్లిలో అతడ్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కరేబియన్ దీవుల్లో ఉంటూ ఐబొమ్మ వెబ్‌సైట్‌ని నిర్వహిస్తున్న రవి.. నిన్న ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పక్కా స్కెచ్‌తో రవిని అరెస్ట్ చేశారు. ఐబొమ్మ వెబ్‌సైట్ ద్వారా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని రవి ఆన్‌లైన్‌లో పెడుతున్నాడు. రవి తన భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. ఇక రవి అకౌంట్‌లో ఉన్న రూ.3 కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారట. తెలుగు సినీ నిర్మాతల ఫిర్యాదుతోనే ఈ అరెస్ట్ జరిగింది. దమ్ముంటే పట్టుకోవాలంటూ గతంలో పోలీసులకి కూడా రవి సవాల్ చేశాడు. ప్రస్తుతం సర్వర్లలో ఉన్న పైరసి కంటెంట్‌ని పోలీసులు చెక్ చేస్తున్నారు. గతంలో తమ వెబ్‌సైట్ ద్వారా పోలీసులకి ఐబొమ్మ నిర్వాహకులు వార్నింగ్ ఇచ్చారు. "సినీ ఇండస్ట్రీలో కొంతమంది మాపై పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ మేం ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజులు, సబ్‌స్క్రిప్షన్లు వసూలు చేయడం లేదు. మా సైట్లో అన్ని సినిమాలు ఉచితంగానే చూడొచ్చు. హీరోలకు వందల కోట్ల రూపాయలు రెమ్యునరేషన్లు ఇస్తున్నారు. విలాసవంతమైన ట్రిప్పులు నిర్వహించి వాటి భారాన్ని సామన్యులపై వేస్తారా. సినీ ఇండస్ట్రీ నష్టాలకు కారణం మేం కానే కాదు.. నిర్మాతలు, హీరోలే దీనికి కారణం. సినిమా బడ్జెట్లో ఎక్కువ శాతం హీరోల రెమ్యునరేషన్లకే వెళ్లిపోతుంది. విదేశాల్లో షూటింగుల పేరుతో బడ్జెట్‌ని విపరీతంగా పెంచేస్తున్నారు. అదే ఇండియాలో షూటింగ్ చేస్తే ఖర్చు తగ్గుతుంది. అనవసర ఖర్చు పెట్టేసి దాని రికవరీ కోసం ప్రేక్షకుల్ని ఇబ్బంది పెట్టడం ఎందుకు. చావుకి భయపడని వాడు దేనికీ భయపడడు. మేం ఎక్కడున్నా భారతీయుల కోసం మరీ ముఖ్యంగా తెలుగు వాళ్ల కోసం పనిచేస్తూనే ఉంటాం" అంటూ ఐబొమ్మ పోస్ట్ పెట్టింది.

# 'అఖండ 2'లో హిందూ సనాతన ధర్మం యొక్క శక్తి, పరాక్రమాన్ని చూస్తారు: బాలకృష్ణ




నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కలయికలో వస్తున్న పాన్ ఇండియా చిత్రం 'అఖండ 2: తాండవం'. ఈ సినిమాలో హిందూ సనాతన ధర్మం యొక్క శక్తి, పరాక్రమాన్ని చూస్తారని కథానాయకుడు బాలకృష్ణ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను వెంట తీసుకెళ్లి ఈ సినిమాను చూపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ముంబైలో చిత్ర బృందం ఓ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా "రంగ రంగ శంభు లింగ ఈశ్వర" అంటూ సాగే భక్తి గీతాన్ని విడుదల చేశారు. ఎస్.ఎస్. తమన్ స్వరపరిచిన ఈ పాటకు కల్యాణ్ చక్రవర్తి సాహిత్యం అందించగా, శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ అద్భుతంగా ఆలపించారు.
ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ.. "నాది, బోయపాటిది విజయవంతమైన కలయిక. మేమిద్దరం కలిసి చేసిన గత మూడు చిత్రాలు విజయవంతమయ్యాయి. ఇది మాకు నాలుగో సినిమా" అని ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. "ఇది కేవలం సినిమా కాదు, భారతదేశ ఆత్మ. మన ధర్మం. అత్యంత శీతల వాతావరణంలో మేమంతా స్వెటర్లు వేసుకుని చిత్రీకరణలో పాల్గొంటే, బాలకృష్ణ గారు మాత్రం ఒక మామూలు పంచె కట్టుతో నటించారు. అది నటన పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనం. శివయ్యే మా వెనకుండి ఈ సినిమాను పూర్తి చేయించాడు" అని వివరించారు. రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్తా మేనన్ కథానాయికగా నటించగా, ఆది పినిశెట్టి, జగపతిబాబు కీలక పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో తమన్, ఆది పినిశెట్టి, కైలాశ్ ఖేర్, నిర్మాతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో నటించనున్న ప్రభాస్



ప్యాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సినిమా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంతు చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్ఆర్ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్ తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర సోర్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇదో యానిమేషన్ మూవీ అని, ప్రభాస్ లైవ్ గా నటించకపోవచ్చుని, కేవలం తన పాత్రకు డబ్బింగ్ మాత్రమే చెబుతారని అంటున్నారు. ఇదింకా నిర్ధారణ కావాల్సి ఉంది. డాన్స్ మాస్టర్లు డైరెక్టర్లు కావడం కొత్త కాదు. లారెన్స్ రాఘవేంద్ర, ప్రభుదేవా బ్లాక్ బస్టర్లు సాధించారు. అమ్మ రాజశేఖర్ ఖాతాలోనూ సూపర్ హిట్ ఉంది.

# అన్నీ తెలుస నుకుంటే పప్పులో కాలేసినట్లే!

అన్నీ నాకే తెలుసు..నాకు తెలియంది ఏం లేదు. ప్రపంచమే నన్ను చూసి నేర్చుకుంటుందని కొందరు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తుంటారు. తెలిసింది గోరంత అయినా కొండత తెలిసినట్లు అతిగా మాట్లాడుతుంటారు. తాజాగా అలాంటి వారిని ఉద్దేశించి బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. అన్నీ తెలుసని అనుకున్న రోజే తమకు అదే చివరి రోజు అవుతుందని అభిప్రాయపడింది. 'కొందరు తమని తప్పు అంటే ఎంత మాత్రం ఒప్పుకోరు. తామే రైట్ అని బుకాయిస్తారు? చేసిన పని తప్పు అని ఒప్పుకోవడానికి వాళ్లకి ఎంత మాత్రం మనసు రాదు. జీవితంలో ప్రతీ దశకు వర్తింపు: తప్పును స్వీకరించడంలో తప్పుముంది? నేనెప్పుడు తప్పుడు, వైఫల్యాల గురించి భయపడను. తప్పులు చేయడం ద్వారా కొత్త విషయాలు తెలుస్తాయి. చేసిన తప్పును మళ్లీ చేయకుండా జాగ్రత్త పడతాం. పిల్లలకు కూడా అంతే నడిచే వయసులో పిల్లలు చాలాసార్లు కింద పడతారు. అలా పడినప్పుడే మళ్లీ లేచి ఎంత బలంగా నడవగలం అన్నది వాళ్లకీ అర్ధమవుతుంది. కింద పడ్డామని భయపడి పైకి లేవడం మానేయరుగా. ఆ క్షణానికి భయపడినా తగిలిన గాయం మానిన తర్వాత మళ్లీ లేచి నడక మొదలు పెడతారు. అందుకే జీవితంలో ప్రతీ దశకు, ప్రతీ వృత్తికి ఇది వర్తిస్తుందని నేను నమ్ముతాను. వారికెందుకో మనసు రాదు: కొన్నిసార్లు తప్పులు కూడా మంచి చేస్తాయన్నారు. 'ఈ విషయాన్ని అనుభవ పూర్వకంగానే తెలుసుకున్నాను. చాలా మంది ఫలానా పని చేసి తప్పు చేసామని ఆక్షణంలో బాధపడినా? తర్వాత అదే రైట్ అవుతుందన్నారు.

# ట్రెండింగ్ లో నెంబర్ వన్ గా రామ్ చరణ్ 'చికిరి' సాంగ్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. ఈ సినిమా నుంచి ఇటీవల విడుదలైన 'చికిరి చికిరి' పాట యూట్యూబ్‌లో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. విడుదలైన రోజు నుంచే సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటున్న ఈ పాట, తాజాగా 75 మిలియన్లకు పైగా వ్యూస్‌ను, 1.44 మిలియన్లకు పైగా లైక్స్‌ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం యూట్యూబ్ మ్యూజిక్ ట్రెండింగ్‌లో ఈ పాట నంబర్ వన్ స్థానంలో కొనసాగుతుండటం విశేషం. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ మెలోడీకి ప్రముఖ గాయకుడు మోహిత్ చౌహాన్ తన గాత్రంతో ప్రాణం పోశారు. బాలాజీ అందించిన సాహిత్యం పాటకు మరింత ఆకర్షణ తీసుకొచ్చింది. ఈ పాట విజయం సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది.

